Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 33] AMARAVATI, MONDAY, 25th SEPTEMBER, 2023.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 25th September, 2023.

## L. A. Bill No. 33 of 2023

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH MOTOR VEHICLES TAXATION ACT, 1963.

Be it enacted by the legislature of the State of Andhra Pradesh in the Seventy - fourth Year of Republic of India as follows,-

1. (1) This Act may be called the Andhra Pradesh Motor Vehicles Taxation (Second Amendment) Act, 2023. Short Title and commencement.

(2) It shall come into force at once.

2. In the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963, in section 2 after clause (j) the following shall be substituted namely,- Amendment of Section 2. Act 5 of 1963.

"(k) "Cost of the vehicle" means

(i) in respect of a vehicle manufactured in India :

The value of a vehicles for the purpose of levy of tax under this Act shall be as per the invoice value issued under section 31 of the

APGST Act and shall include any taxes, duties, cesses, fees and charges levied under any law for the time being in force, other than those levied under the Motor Vehicles Act

Provided that the discount or rebate or subsidy given by the dealer to the registered owner shall not be deducted from the bill amount for computing the purchase value.

Provided further that if the cost of vehicle where the vehicle is acquired or obtained otherwise than by way of purchase from the dealer or manufacturer is not ascertainable on account of non availability of the Invoice, the cost of vehicle shall be the value or price of the vehicles of the same specifications which are already registered or available with the manufacturer, around that time, as fixed by the licensing officer.

(ii) in respect of vehicle Imported from countries as per Directorate General of Foreign Trade norms:

the value of the motor vehicle as endorsed in the Bill of Entry or such other document and assessed as such under the Customs Act, 1962, together with the Customs Duty levied, freight charges incurred and other taxes levied thereupon including additional duty/penalty levied if any, by the Customs Department or any other Department.

This definition of "Cost of Vehicle" shall be effective in respect of all the notifications issued in the past and in future, for tax collection under Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963."

## STATEMENT OF OBJECTS AND REASONS

The tax on Motor Vehicles is collected under the provisions of Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963.. Taxes on Motor Vehicles is one of the significant sources of Revenue for the Government. The Taxes so collected against Motor Vehicles will help the Government in improving the Road infrastructure, Road Safety and safe and speedy passenger and goods transport.

Life Tax is collected on all non-transport vehicles which include 2- wheelers / 3-wheelers /4 wheelers used for personal purpose. The life tax is being collected on the cost of the vehicle. The cost of the vehicle is the amount actually paid by the purchaser to the dealers which includes IGST, compensation cess under GST as well, which comprises the total amount paid by the purchaser.

The Goods and' Services Tax (GST) is an indirect federal sales tax, which is paid by the Motor Vehicle dealer as part of the value addition chain from the manufacturer to the dealer and the customer who buys the product pays the sale price inclusive of GST. Manufacturer of a vehicle transports the vehicle to retail Motor dealer, thereafter the motor vehicles dealer sells the vehicle. By the time vehicle reaches to retail Motor vehicle dealer, it covers charges of manufacturing, transport, dealer's margin, pre-delivery inspection (PDI) costs and the IGST & Compensation Cess levied on the said vehicle. Therefore, cost of the vehicle is inclusive of all the above for the Individual buyer who has to directly pay the Motor Vehicle Tax as per the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 in Andhra Pradesh.

The Cost of the Vehicle is the basis for collection of life tax which is mentioned in the Schedules (i.e Third Schedule for 2-Wheelers, Fourth Schedule for Road Rollers and Construction Equipment Vehicles, Sixth Schedule for 3/4 Wheelers, Eight Schedule for E-Rickshaw and E-cart, Ninth Schedule for Goods Vehicles upto 3,000 kgs in Laden weight). In all these schedule the word "Cost of the vehicle" is mentioned for collection of life tax, but the word "Cost of the vehicle" is not defined in the Act.

Hence the "Cost of the vehicle" needs to be defined in the Act to reduce the complexity in Interpretation of the words and also in view of the fact that the Hon'ble High Court of Andhra Pradesh issued orders dated 13-06-2023 Interpreting that the cost of the vehicle does not include GST and other taxes collected by the dealer from the purchaser.

This definition of 'Cost of Vehicle' shall be effective in respect of all the notifications issued in the past and in future for tax collection under Andhra Pradesh Motor Vehicles Taxation Act 1963, to ensure that the revenue already collected under the Act is protected.

The Bill seeks to give effect to the above decision.

**PINIPE VISWARUP,**
*Minister for Transport*

## Financial Memorandum

The Proposals include:

i. Amendment to Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 with a provision for Incorporation of the definition of "Cost of the vehicle" in the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963.

ii. There will not be any burden on the exchequer of the Government due to the above amendments in Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963. The amendment in fact, protects the revenue already collected and that is collected in future from interpretation to the disadvantage of Government.

iii. The total collection of Revenue in the Transport Department during the Financial year 2022-23 is Rs.4294.14 crores and total life tax collected during the financial year 2022-23 is Rs. 2519.01 Crs.

**PINIPE VISWARUP,**
*Minister for Transport*

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1(2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**PINIPE VISWARUP,**
*Minister for Transport*

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

The Andhra Pradesh Motor Vehicles Taxation (Second Amendment) Bill, 2023, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**PINIPE VISWARUP,**
*Minister for Transport*

**Dr. P.P.K. RAMACHARYULU,**
Secretary General to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2023, సెప్టెంబరు నెల, 25వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2023లోని 33 వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు (రెండవ సవరణ) చట్టము, 2023 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది వెంటనే అమలులోనికి రావలెను.

2. ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963లోని 2వ పరిచ్ఛేదపు ఖండము (ఞ) తరువాత ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,- 2వ పరిచ్ఛేదమునకు సవరణ. 1963లోని 5వ చట్టము.

"(ౘ) "వాహన ధర" అనగా

(i) భారతదేశములో తయారైన వాహనము విషయంలో:

ఈ చట్టము క్రింద పన్ను విధించు నిమిత్తము వాహనముల విలువ అని అర్థము. ఇది ఏపిజిఎస్‌టి చట్టములోని 31వ పరిచ్ఛేదము క్రింద జారీచేయబడిన ఇన్‌వాయిస్ ప్రకారము ఉండవలెను మరియు ఇందులో మోటారు వాహనముల చట్టము క్రింద విధించబడినవి కాకుండా ప్రస్తుతము అమలులో ఉన్న ఏదేని శాసనము క్రింద విధించిన ఏవేని పన్నులు, సుంకములు, రుసుములు మరియు చార్జీలు చేరియుండును:

అయితే, రిజిస్టరైన యజమానికి డీలరు ఇచ్చిన తగ్గింపు లేదా రిబేటు లేదా సబ్సిడీని, కొనుగోలు విలువను లెక్కించుటకు బిల్లు మొత్తము నుండి మినహాయించరాదు:

అంతేకాకుండా, డీలరు లేక తయారీదారు నుండి కొనుగోలు ద్వారా కాకుండా వాహనమును ఇతర విధముగా సంపాదించినపుడు లేదా పొందినపుడు, ఇన్‌వాయిస్ లభ్యముగా లేని కారణంగా వాహన ధరను విచారించి నిశ్చయించబడదగనిగా ఉన్నయెడల, వాహన ధర లైసెన్సును జారీచేయు అధికారి నిర్ణయించినట్లుగా ఆ సమయంలో తయారీదారు వద్ద అప్పటికే రిజిస్టరు చేయబడి లభ్యంగా ఉన్నట్టి అవే ప్రత్యేక లక్షణములుగల వాహనముల విలువ లేదా ధరగా ఉండును.

(ii) విదేశీ వాణిజ్య డైరెక్టరేటు జనరలు విధి విధానముల ప్రకారము దేశాల నుండి దిగుమతి చేసుకొనబడిన వాహనము విషయములో:

కస్టమ్స్ శాఖ లేక ఏదేని ఇతర శాఖచే విధించబడిన అదనపు సుంకము/ పెనాల్టీ ఏదేని ఉండినచో దానితో సహా, విధించబడిన కస్టమ్స్ డ్యూటీ, మరియు దానిపై విధించిన ఇతర పన్నులతో కలుపుకొని ప్రవేశ బిల్లు లేదా అట్టి ఇతర పత్రములో ఎండార్సు చేసినట్లుగా మరియు కస్టమ్స్ చట్టము, 1962 క్రింద అట్లు మదింపు చేయబడినట్లుగా మోటారు వాహనపు విలువ అని అర్థము.

(iii) "వాహన ధర" యొక్క ఈ నిర్వచనము, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963 క్రింద పన్ను వసూలు కొరకు గతంలోనూ మరియు భవిష్యత్తులోనూ జారీ చేయబడిన అన్ని అధిసూచనల విషయములో ప్రభావవంతమైయుండును.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963లోని నిబంధనల క్రింద మోటారు వాహనముల పన్నును వసూలు చేయుట జరుగుతుంది. ప్రభుత్వానికి గల ప్రధాన ఆదాయ వనరులలో మోటారు వాహనాల పన్ను ఒకటి. ఆ విధంగా మోటారు వాహనాలపై వసూలు చేసిన పన్నులు, రహదారి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయుటలో, రహదారి భద్రత మరియు ప్రయాణీకులను, సరుకులను సురక్షితంగా మరియు వేగంగా రవాణా చేయుటలో ప్రభుత్వానికి సహాయపడతాయి.

అన్ని రవాణేతర వాహనములపై జీవితకాల పన్నును వసూలు చేయడం జరుగుతుంది. ఇందులో వ్యక్తిగత ప్రయోజనం కోసం ఉపయోగించే 2-చక్రాల వాహనాలు/3-చక్రాల వాహనాలు/ 4-చక్రాల వాహనాలు ఉన్నాయి. వాహన ధరపై జీవితకాల పన్నును వసూలు చేయడమవుతున్నది. కొనుగోలుదారు డీలర్లకు వాస్తవంగా చెల్లించిన మొత్తం వాహన విలువగా ఉంటుంది. ఇందులో ఐజిఎస్‌టి అలాగే జిఎస్‌టి క్రింద పరిహారపు రుసుం చేరి ఉంటాయి. కొనుగోలుదారు చెల్లించిన పూర్తి మొత్తంలో ఇవి కూడా ఉంటాయి.

వస్తువులు మరియు సేవల పన్ను (జిఎస్‌టి) అనేది ఒక పరోక్ష సమాఖ్య అమ్మకపు పన్ను. దీనిని తయారీదారు నుండి డీలరుకు విలువ జోడింపు గొలుసులో భాగంగా మోటారు వాహన డీలరు చెల్లిస్తారు మరియు ఉత్పత్తిని కొనుగోలు చేసిన వినియోగదారు జిఎస్‌టితో సహా అమ్మకపు ధరను చెల్లిస్తారు. వాహన తయారీదారు వాహనాన్ని రిటైల్ మోటారు డీలరుకు రవాణా చేస్తారు. అటు పిమ్మట మోటారు వాహనముల డీలరు వాహనాన్ని అమ్ముతాడు. వాహనం రిటైల్ మోటారు వాహన డీలరుకు చేరు సమయానికి తయారీ, రవాణా చార్జీలు, డీలరు మార్జిను, డెలివరీకి ముందు తనిఖీ (పిడిఐ) ఖర్చులు మరియు సదరు వాహనంపై విధించిన ఐజిఎస్‌టి మరియు పరిహారపు రుసుములు ఇందులో కలిసి ఉంటాయి. అందుచేత, ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రప్రదేశ్ మోటారు వాహన పన్ను విధింపు చట్టము, 1963 ప్రకారం మోటారు వాహన పన్నును నేరుగా చెల్లించాల్సిన వ్యక్తిగత కొనుగోలుదారు కోసం పైవన్నీ వాహన ధరలో కలిసి ఉంటాయి.

అనుసూచిలలో పేర్కొనబడినట్టి (అంటే 2-చక్రాల వాహనాలకు మూడవ అనుసూచి, రోడ్డు రోలర్లు మరియు నిర్మాణ సామాగ్రి వాహనాలకు నాలుగవ అనుసూచి, 3/4 చక్రాల వాహనాలకు ఆరవ అనుసూచి, ఇ-రిక్షాలు మరియు ఇ-కార్టులకు ఎనిమిదవ అనుసూచి, 3000 కేజీల వరకు బరువును తీసుకుపోయే సరుకు రవాణా వాహనాలకు తొమ్మిదవ అనుసూచి) జీవితకాల పన్ను వసూలు చేయడం కోసం వాహన ధర ఆధారం. ఈ అనుసూచిలన్నింటిలో "వాహనము యొక్క ధర" అను పదజాలాన్ని జీవితకాల పన్నును వసూలు చేయుటకు పేర్కొనడం జరిగింది. అయితే, చట్టంలో "వాహనం యొక్క ధర" అను పదజాలం నిర్వచించబడలేదు.

అందుచేత పదాల అర్థ వివరణలో సంక్లిష్టతను తగ్గించడానికి మరియు వాహన ధరలో జిఎస్‌టి మరియు కొనుగోలుదారు నుండి డీలరు వసూలు చేసిన ఇతర పన్నులు ఉండవని వివరణ ఇస్తూ 13-06-2023వ తేదీన గౌరవ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం జారీచేసిన ఉత్తరువుల దృష్ట్యాను, చట్టంలో "వాహనం యొక్క ధర"ను నిర్వచించాల్సిన అవసరముంది.

"వాహన ధర" యొక్క ఈ నిర్వచనం, చట్టము క్రింద ఇప్పటికే వసూలు చేసిన రాబడులకు రక్షణ ఉండేటట్లు చూడడానికిగాను, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963 క్రింద పన్ను వసూలు కోసం గతంలోను మరియు భవిష్యత్తులోను జారీచేయబడిన అన్ని అధిసూచనలకు ప్రభావవంతంగా ఉంటుంది.

ఈ బిల్లు పై నిర్ణయాన్ని అమలుచేయుటకు ఉద్దేశిస్తుంది.

పినిపే విశ్వరూప్,
రవాణా శాఖ మంత్రి.

## ఆర్థిక వివరణ

1. ప్రతిపాదనలలో క్రిందివి ఉన్నాయి.

(i) ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963లో "వాహన ధర" యొక్క నిర్వచనాన్ని చేర్చుటకు గల నిబంధనతో ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963కు సవరణ.

(ii) ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963లో పై సవరణల కారణంగా ప్రభుత్వ ఖజానాపై ఏ విధమైన భారం ఉండదు. వాస్తవానికి ఈ సవరణ, ఇప్పటికే వసూలు చేసిన మరియు ప్రభుత్వానికి నష్టకరముగా ఉన్న అర్థ వివరణ నుండి భవిష్యత్తులో వసూలుచేసే రాబడులను రక్షిస్తుంది.

(iii) 2022-23 ఆర్థిక సంవత్సరంలో రవాణా శాఖ రాబడి మొత్తం వసూలు రూ.4294.14 కోట్లు మరియు 2022-23 ఆర్థిక సంవత్సరంలో వసూలైన మొత్తం జీవితకాల పన్ను రూ.2519.01 కోట్లు.

పినిపే విశ్వరూప్,
రవాణా శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 1(2)లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నవి.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినది. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అది శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

పినిపే విశ్వరూప్,
రవాణా శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు (రెండవ సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

పినిపే విశ్వరూప్,
రవాణా శాఖ మంత్రి.

డా. పి.పి.కె. రామాచార్యులు,
ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర శాసన మండలి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.